**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,సిద్దిపేట,కొత్తగూడెం,వరంగల్ గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00


## పిడుగుపాటు బాధిత కుటుంబాలకు

# పరిహారం

**మన వార్త** రాష్ట్రంలో గత రెండేళ్లలో పిడుగుపాటుకు గురై దుర్మరణం చెందిన



వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా విడుదల చేసింది. 2022 నుంచి పిడుగుపాటుకు గురై మృతి చెందిన 16 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.6 లక్షల చొప్పున రూ.96 లక్షలను మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. పిడుగుపాటు మృతుల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి ఐదుగురు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందినవారు ముగ్గురు, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మెదక్, నల్లగొండ జిల్లాలకు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరి కుటుంబాలకు రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి పరిహారం అందడం లేదు.వీరి వివరాలు విపత్తుల నిర్వహణ శాఖకు అందినా సకాలంలో పరిహారం ఇవ్వలేదు. ఈ పరిస్థితిని గుర్తించిన విపత్తుల నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.హరీశ్.. జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేశారు. వాస్తవానికి పిడుగుపాటు మృతులకు చెలిస్తున్న రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియాలో కేంద్ర ప్రభుత్వమే జాతీయ విపత్తు కింద రూ.4 లక్షలు చెల్లిస్తోంది. 2018 వరకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు మాత్రమే చెల్లించేవారు. అయితే.. కేంద్రం ఇస్తున్న ఈ మొత్తం సరిపోవడం లేదంటూ రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.2 లక్షలు కలిపి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం రూ.6 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొంటూ జీవో నంబర్ 1ని తీసుకొచ్చింది.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రజావాణి అద్భుతం

# ఆలిండియా సర్వీసెస్ అధికారుల బృందం




**మన వార్త** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా ఉందని పలువురు ఆలిండియా సర్వీసెస్ ఆఫీసర్లు, నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులు కొనియాడారు.బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ను కల్నల్ రాజేశ్ శర్మ, ఐఎఫ్ఎస ఆఫీసర్ గైక్వాడ్, ఐపీఎస్ ఆఫీసర్ కంద్ పాల్, ఐఏఎస్ ఆఫీసర్ విశాఖా యాదవ్‌తోపాటు మరో 24 మంది అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలను నోడల్‌ఆఫీసర్ దివ్య దేవరాజన్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్?చిన్నారెడ్డి వివరించారు. సీఎం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజావాణిని పరిశీలించిన అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అంబర్ పేట్‌లో దంపతుల దారుణ హత్య

# కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్



**మన వార్త** ఇటీవల అంబర్ పేట్‌లో దారుణం జరిగింది. వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవిని దారుణంగా హత్య చేశారు దుండగులు. వీరి కుమార్తెలు ఇద్దరూ అమెరికాలో స్థిర పడ్డారు. దీంతో వీళ్ల ఒంటిరిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు.. వాళ్లద్దరిని దారుణంగా నరికి చంపారు. ఈ ఘటన మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా అంబర్ పేట్ సాయిబాబా నగర్‌లో హత్యకు గురైన వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అంబర్ పేట్ సాయి బాబా నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు. కానీ ఇటీవల లింగారెడ్డి, ఊర్మిళా దేవిని పట్టపగలే అతి దారుణంగా చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రతి మనిషినీ.. ఈ జంట హత్య కలిచివేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే..లింగా రెడ్డికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోని అనేక చోట్ల 10 లక్షల సీసీ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బస్తీ, బస్తీకి సీసీ కెమరాలు పెట్టాం అన్నారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తమ హయాంలో పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పని చెయ్యండని చెప్పామన్నారు. శాంతి భద్రతలు బాగుంటే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ తెలిపారు. ఇప్పటి వరకూ లింగారెడ్డి, ఊర్మిళ జంట హత్య కేసును పోలీసులు చేదించలేకపోయారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే అంటున్నారు. హెూంశాఖ మంత్రిని నియమించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నా అని.. కేటీఆర్ అన్నారు.

# ప్రాణం ఉండగానే శ్మశాన వాటికకు..



**మన వార్త** మాయమైపోతున్నాడు మనిషన్న వాడు అనే వాక్యం రోజురోజుకి నిజమైపోతుంది. బతికుండగానే ఓ వృద్దురాలిని బంధువులు శ్మశానంలో పడేసిన దారుణ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగింది.స్థానికులు తెలిపిన ప్రకారం.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కూకట్ల రాజవ్వ(75) శానిటేషన్ కార్మికురాలిగా పని చేసింది.కొంతకాలం క్రితం ఆమె భర్త మరణించాడు. పిల్లలు లేకపోవడంతో ఆమె తన అన్న ఇంట్లో ఉంటుంది. కొద్ది రోజుల కింద రాజవ్వ అనారోగ్యంతో మంచం పట్టింది. దీంతో మేనల్లుడు తిరుపతి ఆమెను తీసుకుని వెళ్లి శ్మశానంలో పడేసి వెళ్లిపోయాడు. గ్రామస్తులు రాజవ్వ పరిస్థితి తెలుసుకుని మంగళవారం మేనల్లుడిని నిలదీయగా.. ఆమె సోదరి పిల్లలు తాము చూసుకుంటామని తీసుకెళ్లారని.. అయితే.. శ్మశానంలో వదిలేసి వెళ్లారని చెప్పాడు.ఇలా బతికుండగానే అన్న, సోదరి పిల్లలు శ్మశానానికి చేర్చిన ఘటన స్థానికులను కలచివేసింది. ఈ విషయం గురించి స్థానికులు పోలీసులకు తెలియడంతో వారు గ్రామానికి చేరుకుని ఆరా తీశారు. రాజవ్వ బంధువులతో మాట్లాడి ఆమె బాగోగులు చూసుకునేలా ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. లేదంటే ఏదైనా వృద్ధాశ్రమంలో చేర్పించే అవకాశాలు కనపడుతున్నాయి.

## హైదరాబాద్‌లో కుంగిపోయిన

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రోడ్




**మన వార్త** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి భారీగా నాలా రోడ్డు కుంగిపోయింది. గోషామహల్‌లో దారుసలామ్ నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డు లో ప్లైవుడ్ దుకాణాల ముందు రోడ్డు కుంగిపోయింది.రోడ్డు కూలిపోయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో కూలిపోయింది. మంగళవారం రాత్రి 2గంటల ప్రాంతంలో ఇది జరిగింది. కాబట్టి.. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శివరేజ్ పెద్ద నాలా అతిపూరాతనమైనదని స్థానికులు చెప్తున్నారు. ప్రస్తుతం కుంగిన ప్రదేశానికి 200వందల మీటర్ల దూరంలో గతంలో కూడా నాలా రోడ్డు డ్రైనేజ్ లో కూలిపోయింది.


## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్




**మన వార్త** భద్రాద్రి జిల్లా పాల్వంచ సబ్ స్టేషన్ లైన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఇంటికి దొంగ కరెంట్ వాడుతున్నారని బాధితుడిని బెదిరించి వారి నుంచి రూ.26 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు.కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పాల్వంచ సబ్ స్టేషన్‌లో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.

## రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**మన వార్త** భార్యలు రోడ్డెక్కితే.. భర్తలను సస్పెండ్ చేసే చట్టం ఎక్కడా లేదు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు.నల్లగొండలోని 12వ బెటాలియన్‌లో కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.పోలీసు కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నాడు కేసీఆర్ కానిస్టేబుళ్లను మనుషులుగా చూస్తే.. నేడు రేవంత్ వాళ్ళను మరమనుషులుగా చూస్తున్నాడు. రాష్ట్రంలో హెూంమంత్రి లేడు, రేవంత్ రెడ్డి దగ్గరే హెూం శాఖ ఉంది. రేవంత్ రెడ్డి పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవంలో పాల్గొన్న రోజే.. పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డు ఎక్కాయి. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు స్పెషల్ కానిస్టేబుల్స్ 15 రోజులు డ్యూటీ చేస్తే, 4 రోజులు సెలవులు ఉండేవి.ఇవ్వాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక 26 రోజులు కంటిన్యూ డ్యూటీ చేస్తే, 4 రోజులు లీవ్ ఇస్తామని అంటున్నారని ఆర్ఎస్పీ తెలిపారు.కేటీఆర్, హరీష్ రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా వాళ్లపై ఎన్ని కేసులు పెట్టారని రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు డీజీపీ నాకు ఆహ్వానం పంపారు. నేను బయటకు వెళ్తానంటే పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పోలీసు శాఖలో అశాంతి నెలకొంది. మైనంపలి హన్మంతరావు గజ్వేల్‌లో కేటీఆర్, హరీష్ రావుపై పెట్రోల్ పోసి చంపుతాను అంటే ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదు. కొల్లాపూర్‌లో శ్రీధర్ రెడ్డిని హత్య చేస్తే ఇప్పటి వరకు నింధితులను అరెస్టు చేయలేదు. జూపల్లి కృష్ణారావు హస్తం ఉందని శ్రీధర్ రెడ్డి తండ్రి డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఎస్పీని ట్రాన్స్‌ఫర్ చేసి చేతులు దులుపుకున్నారు. శ్రీధర్ రెడ్డి హత్యలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాత్రపై విచారణ చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# 29 జీవోను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23 (మన వార్తా ప్రతినిధి)**
ఈరోజు బిసి కార్యాలయంలో జరిగిన బహుజన సంఘాల సమావేశంలో వక్తలు పాల్గొని ముక్త కంఠంతో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి 29 జీవోని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారు మరల గ్రూపు 1 ఉద్యోగాల నియామకాలలో ప్రభుత్వం 29 జీవోను ప్రవేశపెట్టి దొడ్డిదారిన అగ్రవర్ణ విద్యార్థులకు ఉద్యోగాలను కట్టబెట్టే ప్రయత్నాన్ని విరమించుకోకపోతే ఈ ప్రభుత్వాన్ని పడగొడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బహుజన సంఘ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు బీసీ నాయకులు బండి రాజు గౌడ్ కురిమల శంకర్ భూపతి శ్రీనివాసరావు కాసోజు రామాచారి గజ్జల్లపల్లి శంకరాచారి షరీఫ్ కొంపల్లి మునిలా పాటి పద్మ తదితరులు పాల్గొన్నారు

## ముడా చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.లక్ష్మణ్ యాదవ్



**మహబూబ్ నగర్. అక్టోబర్ 23. (మన వార్త ప్రతినిధి ) :**
మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా కె.లక్ష్మణ్ యాదవ్ ముడా కార్యాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్,సాంస్కృతిక మరియు టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ తదితరులు ముడా చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు , ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమంలో పాల్గొని పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నడికుడ అక్టోబర్ 23బీమన వార్త ప్రతి నిధి(శనిగరపు రమేష్)**
ఈరోజు హన్మకొండ ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పసుల పుష్ప ను పరామర్శించి వారికి ధైర్యం చెప్పినారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దోమల ఆనంద్ ను పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌ,శ్రీ దొమ్మటి సాంబయ్య గారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు వంగ మహేష్, చంద్రారెడ్డి, దాసారపు ప్రేమ్ కుమార్, ఇనుగాల రవీందర్, బొల్లె సామెలు ఉన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు..



**-జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ...**

**వేములవాడ, అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన ,జీజీహెచ్, లో ఖాళీగా ఉన్న పలు వైద్య పోస్ట్ లు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జీజీహెచ్ లోని బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ వార్డ్ ల్లో నాలుగు పోస్టులు ఖాళీ ఏర్పడగా, ఆయా పోస్టులకు సివిల్ అసిస్టెంట్ ,ఎం బీ బీ ఎస్,అర్హతగా నిర్ణయించి, దరఖాస్తులు ఆహ్వానించారు. మొత్తం తొమ్మిది మంది హాజరు కాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన అభ్యర్థులకు తన చాంబర్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముగ్గురిని ఎంపిక చేసినట్లు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ లక్ష్మీనారాయణ వివరించారు. ఈ ఇంటర్వ్యూలలో డీఎం హెచ్ ఓ వసంత రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ నిత్యాన్నదాన సత్రంకు విరాళం



**వేములవాడ, అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ రాజన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు ముంబై వాస్తవ్యులు డాక్టర్ రామ్ చంద్ర పద్మావార్ దంపతులు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న అనంతరం రాజన్న నిత్య అన్నదాన ట్రస్ట్ కు లక్ష రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు ఇచ్చినారు. వీరికి ఆలయ అధికారులు నాగిరెడ్డి మండపంలో శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేసిన తర్వాత అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు.

## మహాసభ యువజన అధ్యక్షుడిగా కొమురవెల్లి సంపత్



**గజ్వేల్ అక్టోబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ యువజన అధ్యక్షుడిగా కొమరవెల్లి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గజ్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య మహాసభ ఆత్మీయ సభలో ఆర్యవైశ్య మహాసభ గజ్వేల మండల, గజ్వేల్ పట్టణ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య యువ నాయకుడు కొమురవెల్లి సంపత్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ యువజన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కొమురవెల్లి సంపత్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పదవి రావడానికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు, ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# జెండాలు వేరైనా అజెండా అభివృద్ధే కావాలి



**-ఎన్నికల్లో గెలిచేవరకే రాజకీయాలు చేయాలి...**
**-జడ్చర్ల సమగ్రాభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి...**
**-అమృత్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపు...**

**జడ్చర్ల, అక్టోబర్ 23:** ఎన్నికల్లో గెలిచేవరకే రాజకీయపార్టీలను గురించి మాట్లాడాలని, గెలిచాక పార్టీలకు అతీతంగా అందరూ అభివృద్ధి కోసం కలిసి రావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. జడ్చర్ల పట్టణంలో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చడం కోసం రూ. 47 కోట్లతో చేపట్టిన అమృత్ పథకానికి బుధవారం అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేసారు. దీనివల్ల జడ్చర్ల పట్టణంలో 58 లక్షల లీటర్ల తాగు నీటి సామర్థ్యం పెరుగుతుందన్నారు. పట్టణంలో మొత్తం 7954 నల్లాల ద్వారా ఈ నీటిని ప్రజలకు అందిస్తారని చెప్పారు. రాబోయే వేసవి నాటికి ఈ పనులన్నీ పూర్తవుతాయని, దీంతో జడ్చర్లలో తాగు నీటి సమస్య శాశ్వితంగా తీరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇది కాకుండా జడ్చర్ల పట్టణంలో వర్షపు నీటిని మళ్లించే డ్రైన్లు, 27 వార్డుల్లోనూ సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ. 22 కోట్లు ఇటీవలే మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఈ పనులన్నింటినీ ఓపెన్ టెండర్ల ద్వారానే పూర్తి చేయించడం ద్వారా వాటిలో నాణ్యత తగ్గకుండా చూస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జడ్చర్ల మున్సిపాల్టీకి కోట్లాది రుపాయలు మంజూరైనట్లు జీవోలు వచ్చినా వాటికి సంబంధించిన పనులు మాత్రం జరగలేదని విమర్శించారు. ప్రస్తుతం మంజూరైన నిధులు కాకుండా మరో రూ. 70 కోట్ల పనులు మంజూరుకు సంబంధించిన దస్త్రం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఈ నిధులు కూడా వస్తే జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాగా ఎన్నికల్లో గెలిచే వరకే ఎవరైనా రాజకీయాల గురించి చూసుకోవాలని, గెలిచిన తర్వాత తమ పార్టీ జెండా ఏదైనా అందరి అజెండా కేవలం అభివృద్ధి మాత్రమే కావాలని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జడ్చర్లను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. తమ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు కూడా నియోజకవర్గ అభివృద్ధి కే ప్రాధాన్యత ఇవ్వాలని తాను కోరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ ఇంచార్జ్ ఛేర్పర్సన్ సారికా రాంమ్మోహన్, పలువురు కౌన్సిలర్లు, పబ్లిక్ హెల్త్ డిఇఇ మల్లేష్, మెఘా ఇంజనీరింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ హోమ్ లో మేకల స్నేహ యాదవ్ జన్మదిన వేడుకలు..




**మల్కాజిగిరి మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ జిహెచ్ఎంసి వెంకటాపురం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్ కూతురు మేకల స్నేహ యాదవ్ 20వ జన్మదిన వేడుకలు తిరుమల్ గిరి లోని హ్యాపీ ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. హ్యాపీ ఓల్డ్ ఏజ్ నిర్వాకులు డాక్టర్ శ్రీనివాస్ మరియు ఇంచార్జ్ మంజుల,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ఎం రమేష్, శ్యాంసుందర్, రాష్ట్ర ఓబీసీ నాయకులు చిత్రాల సంతోష్ సాగర్,లి కుటుంబ సభ్యులు మేకల జ్యోతి మల్లేష్ యాదవ్, మౌనిక యాదవ్, సృజన్ యాదవ్ , శీన మరియు కాంగ్రెస్ నాయకులు,మల్లేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి,భాస్కర్ ,బాల్ నరసింహ ,మల్లెల శివ, రాజ్ కుమార్,సూదేశ్ కుమార్,కుమార్,కృష్ణ, పెంటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన కార్యక్రమములో పాల్గొన్న జోగులాంబ ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్




**మహబూబ్ నగర్. అక్టోబర్ 23. (మన వార్త ప్రతినిధి ) :**
జోగులాంబ జోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ) ఎల్.ఎస్. చౌహన్, ఐపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కవాతు మైదానంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పోలీసు అమరవీరులకు స్మారకార్థంగా నిర్వహించబడింది, ఈ సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలని డీఐజీ ఎల్.ఎస్. చౌహన్ పిలుపునిచ్చారు. అత్యవసర సందర్భాల్లో రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణాలు ప్రమాదంలో పడతాయని, అందుకే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఎంతో అవసరమని ఆయన ప్రస్తావించారు. పోలీస్ సిబ్బంది మాత్రమే కాకుండా, ఇతర పౌరులు కూడా రక్తదానం కార్యక్రమంలో పాల్గొనడం సమాజానికి సేవ చేయడమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, అదనపు ఎస్పీ రాములు,అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శ్రీనివాసులు, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, కృష్ణయ్య, రవి లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రిలయన్స్ ఎయిర్ టెల్ కు బిఎస్ఎన్ఎల్ మాస్టర్ స్ట్రోక్




**అక్టోబర్ 23 మన వార్తా ప్రతినిధి**
ఇక సిమ్ లేకుండానే కాల్స్ డైరెక్ట్ టు డివైజ్' సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చిన బీఎస్ఎన్ఎల్ గ్లోబల్ శాటిలైట్ కమ్యూనికేషన్ సంస్థ వియాసత్‌తో కలిసి సరికొత్త సేవలు అందుబాటులోకి మొబైల్ టవర్లతో పనిలేకుండానే ఫోన్ కాల్స్ ఇక అంతరాయం లేని సేవలు స్మార్ట్‌ఫోన్లు స్మార్ట్‌వాచ్‌లు, ఇతర స్మార్ట్ డివైజ్‌లు కూడా శాటిలైట్ కమ్యూనికేషన్ విజయవంతంగా ట్రయల్స్, రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌కు ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోమారు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చింది, గ్లోబల్ శాటిలైట్ కమ్యూనికేషన్ సంస్థ 'వియాసత్'తో కలిసి 'డైరెక్ట్ టు డివైజ్ (డీటుడీ) సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎక్కడున్నామన్న దానితో సంబంధం లేకుండా నిరంతర కనెక్టివిటీని ఇది అందిస్తుంది. యూజర్లకు ఇది గొప్ప కవరేజీ ఇవ్వడంతోపాటు నమ్మకమైన కమ్యూనికేషన్ అందిస్తుంది. మరీ ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు గొప్ప ఉపయోగకరంగా ఉంటుంది, మొబైల్ టవర్లతో పనిలేదు, శాటిలైట్ కమ్యూనికేషన్‌లో భాగమైన డైరెక్ట్ టు డివైజ్ సేవల్లో ఇక మొబైల్ టవర్లతో పని ఉండదు. ఇంకా చెప్పాలంటే శాటిలైట్ ఫోన్లలా అన్నమాట. స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర స్మార్ట్ డివైజ్‌లను నేరుగా ఈ టెక్నాలజీ సాయంతో అంతరాయం లేని కాల్స్ మాట్లాడుకోవచ్చు. ట్రయల్స్‌లో భాగంగా 36 వేల కిలోమీటర్ల దూరంలోని ఉపగ్రహాన్ని ఉపయోగించి దిగ్విజయంగా ఫోన్ కాల్ చేయడం జరిగింది.

## సుజాతనగర్ ప్రధాన సెంటర్ లో పబ్లిక్ టాయిలెట్స్...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23 (మనవార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండల ప్రధాన సెంటర్ లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది మండల సెంటర్ పరిధి ఎటు వైపు చూసుకున్న అటు కిలోమీటర్ పరిధి ఇటు కిలోమీటర్ పరితదాక ఇండ్లు ఉన్నవి ఎటు చూసినా రెండు కిలోమీటర్ల దూరం వెళ్తేనే ఊరు చివర వస్తుంది మండల పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తే ప్రజలు ఎటు వెళ్లాల్సిన అవసరం ఉండదు కావున తక్షణమే సుజాతనగర్ మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రభుత్వ అధికారులను విజ్ఞప్తి చేశారు అదేవిధంగ సుజాతనగర్ బస్టాండ్ సెంటర్ నుండి బస్సు ఎక్కి ఎక్కడికైనా వెళ్లాలన్న బస్ కోసం ఎదురుచూసే సమయంలో బస్ షెల్టర్ లేక ఎర్రటి ఎండైనా ఎంతటి వర్షమైనా ఎండకు ఎండుకుంటూ వర్షానికి తడుస్తూ బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి మండల ప్రజలది గతంలో సుజాతనగర్ సెంటర్ ఉన్న బస్టాండ్ కూల్చివేసి కొంతమంది వ్యాపారస్తులు ఆ స్థలంలో వ్యాపారాలు చేసుకుంటున్నారు గతంలో అధికారులకు ఎన్నిసార్లు చెప్పుకున్న బస్టాండ్ స్థలాన్ని ఆక్రమించుకొని వ్యాపారం చేసే వారిపై చర్యలు ఎటువంటి తీసుకోలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో ఉన్న బస్టాండ్ తిరిగి నిర్మించాలని ప్రభుత్వాధికారులకు బి ఆర్ఎస్ పార్టీప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ డిమాండ్ చేశారు ఏర్పాటు చేయని యెడల%దీ=ా% పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వ అధికారులకు హెచ్చరించారు.

# భీమారంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**హసన్పర్తి అక్టోబర్ 23(మనవార్త ప్రతినిధి కొ డెపాక శ్రీకాంత్):** సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ యాదవ్ అన్నారు. భీమారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయకు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. మంగళవారం హసన్ పర్తి మీడియా పాయింట్ జర్నలిస్టులు సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి , సుభాష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం. సుభాష్ గౌడ్ ఇంటి నుండి భీమారం బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హైమద్, సందేల కిషోర్ దాడి చిరంజీవి సదానందం, ఓదెలు, సతీషు, కుమారస్వామి, సంపత్, శ్రీనివాస్ దేవ్ ,ఎర్ర కుమారు, సుమన్,తండమండ్ల శ్రీనివాస్ , పోగుల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**హసన్పర్తి అక్టోబర్ 23(మనవార్త ప్రతినిధి కొ డెపాక శ్రీకాంత్):** సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ యాదవ్ అన్నారు. భీమారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయకు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. మంగళవారం హసన్ పర్తి మీడియా పాయింట్ జర్నలిస్టులు సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి , సుభాష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం. సుభాష్ గౌడ్ ఇంటి నుండి భీమారం బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హైమద్, సందేల కిషోర్ దాడి చిరంజీవి సదానందం, ఓదెలు, సతీషు, కుమారస్వామి, సంపత్, శ్రీనివాస్ దేవ్ ,ఎర్ర కుమారు, సుమన్,తండమండ్ల శ్రీనివాస్ , పోగుల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు




**వరంగల్ అక్టోబర్ 23(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్)** వరంగల్12వ డివిజన్ దేశాయిపెట్ సి కె ఎమ్ కాలేజీ ప్రాంతం లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గార్ల జన్మదినాన్ని పురస్కరించుకొని సికేఎమ్ కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్ మరియు వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సికేఎమ్ కళాశాల వద్ద కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ పాల్గొని కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేసి అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు కొండ మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా ఉండాలని భగవంతుడు శక్తి నివ్వాలని ప్రార్ధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు, నాగోతు మురళి, కుసుమ మురళి, చిమ్మని వేణు, కొమ్ముల ప్రదీప్, అరుణ్, ఎండి నవాజ్, శరత్, శ్రీధర్, చంటి మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.

# వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడుకు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఘన సన్మానం



**అక్టోబర్ 23 మనవార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అతిథి ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కల్వకుర్తి కి చెందిన అయిల్ సదానందం గౌడు ని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమ నేత, అధ్యాపకుల హక్కుల కోసం నిరంతరం పాటుపడే సదానందం గౌడు ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం న్యాయమైందని ఆనంద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగిందని ఎదిగిన కొద్దీ ఒదిగి ఉంటు అతిథి అధ్యాపకుల కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మహిళా నేత రేష్మా బేగం,అస్మబేగం, రాంపర్వతాలు, చెన్నకేశవులు,ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్ ,దస్తగిరి ,యంగంపల్లి గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఏజీపీకి సన్మానం



**వేములవాడ అక్టోబర్ 23,( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ గా నూతనంగా నియామకమైన పుప్పాల భాను కృష్ణ, ను బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ప్రభుత్వపరంగా మూడు సంవత్సరాల కాలం పాటు ఏజీపీగా నియామకమైన భాను కృష్ణ కు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రభుత్వపరంగా కక్షిదారులకు సరైన న్యాయం చేసే విధంగా ఏజీపీ పోస్టుకు వన్నెతెచ్చే విధంగా సామాన్యులకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్, వేముల సుధాకర్ రెడ్డి, పిట్టల మనోహర్ న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కేఎన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి)** కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డులో జేఎన్ యూత్ మెంబర్స్ ఆధ్వర్యంలో గార్మీ పండగ సందర్భంగాఅన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి. షానవాజ్.17వ వార్డ్ కౌన్సిలర్ ఎజాజ్ పాల్గొన్నారు. వారిని జేఎన్ యూత్ మెంబర్స్ శాలువాతో సన్మానించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సిఐ నాగార్జున. శానవాజ్ ఖాన్.ఏజాస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జేఎన్ యూత్ సభ్యులు గ్యార్వి పండుగ చేస్తారని పార్టీలకు అతీతంగా కుల మతాలకుఅతీతంగా అన్నదాన కార్యక్రమం ఉంటుందని మనమందరము ఒకటే అని చాటి చెప్పే పండుగ గ్యార్వి పండుగ అని వారు అన్నారు.జేఎన్ యూత్ సభ్యులు కూరగాయల మార్కెట్ రోడ్ నుండి భారీ ర్యాలీతో పట్టణంలోని మహబూబ్ సుభాని దర్గా వద్దకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్. మసూద్. జమ్ముల శ్రీకాంత్. సంతు యాదవ్. జేఎన్ యూత్ సభ్యులు జహీర్ సాజిద్. మహమూద్. ఇంతియాజ్. సల్లు. ఇలియాస్. ఫెరోజ్. సోహెల్. రియాజ్. రఫీ. తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్ రావు పై బగ్గుమన్న నిర్వాసితులు



**-తమ సమస్యలను హరీష్ రావు పట్టించుకోలేదని ఆగ్రహం...**
**-తమ సమస్యల పరిష్కారానికి కెసిఆర్ చొరవ చూపాలని డిమాండ్...**

**గజ్వేల్ అక్టోబర్ 23, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల ఉసురు ఊరకే పోదని, తవ సమస్యలను పలు మార్లు హరీష్ రావు దృష్టికి తెచ్చినప్పటికీ పట్టించుకోలేదని భూనిర్వాసిత గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పచ్చటి పంటలు పండే భూములు లాక్కొని నిండా ముంచిన కేసీఆర్ ఫాహౌజ్ ను ముట్టడిస్తామని బాధితులు హెచ్చరించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ నిర్వాసిత గ్రామాల ప్రజా సమస్యలు పట్టించుకోవాలని స్పష్టం చేశారు. కన్నబిడ్డల్లా చూసుకుంటామని మాయ మాటలతో మా భూములు లాక్కొని బతుకులు ఆగం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పూట గడువని పరిస్థితుల్లో ఉన్నామని కంటతడి పెట్టారు. దిక్కులేని వాళ్లకు ఆ దేవుడే దిక్కని కాలం వెల్లదీస్తున్నట్లు తెలిపారు.అయితే మూసికి మల్లన్న సాగర్ కు ముడిపెట్టి రాజకీయాలు చేయడం కాకుండా, కెసిఆర్, హరీష్ రావులు ముంపు గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. మా బ్రతుకులు భాగం చేసిన బిఆర్ఎస్ నేతలు, బ్రోకర్లు, అధికారులు తమ జోలికి వస్తే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మల్లన్న సాగర్ పేరుతో రూ వందల కోట్లు దుర్వినియోగం కాగా, తమకు సంబంధం లేకుండా నిధులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కేసీఆర్ మా సమస్యలు పట్టించుకోకుండా హరీష్ రావు, ప్రతాపరెడ్డి మాట్లాడడం ఏమిటని నిలదీశారు. తమ సమస్యల పరిష్కారానికి కేసీఆర్ ముందుకు వస్తే స్వాగతిస్తామని, అందుకు భిన్నంగా ఎవరు వేలుపెట్టినా ఊరుకోమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ నర్సింహారెడ్డి, తోగుట మాజీ పిఎసిఎస్ చైర్మన్ కురకుల మల్లేశం, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పల్లె పహాడ్ మాజీ ఉపసర్పంచ్ రమేష్, స్వామి, రాములు లక్ష్మణ్ లస్కర్ సత్తయ్య, మల్లేశం, ధర్మారెడ్డి, లక్ష్మాపూర్ సత్తయ్య, శ్రీహరి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలను నిర్వహించిన అభిమానులు..



**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానుల అధ్వర్యంలో ప్రభాస్ పుట్టినరోజు సందర్బంగా బాణసంచాలు పేల్చి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు మాట్లాడుతూ మా అభిమాన హీరో జన్మదిన వేడుకలను ప్రభాస్ అభిమానుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివాజీ, మండల ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లంతకుంట అధ్యక్షుడు అనిల్,రమేష్,సంపత్,లక్ష్మణ్,హరీష్,రవి,వంశీ,కిషోర్,వరుణ్,సుమన్,భాస్కర్,కౌశిక్ మరియు స్థానిక అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లులో ఎస్సీ ఎస్టీ బీసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23 ( మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలో ఐద్వా మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంలో నేషనల్ హైద్వా అధ్యక్షురాలు మరియన్ తవాలే ను భద్రాద్రి జిల్లా బహుజన సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ నాయకులు కలిసి కేంద్ర ప్రభుత్వం ఏదైతే చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేశారు ఆ చట్టంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల మహిళలకు సబ్ కోటా కేటాయించాలని ఐద్వా ప్రత్యేక చొరవ తీసుకొని పోరాడాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా అధ్యక్షురాలు కొంపల్లి మునిలా పా టి పద్మ తాండ్ర వెంకటేశ్వర్లు కురిమల శంకర్ భూపతి శ్రీనివాసరావు బండి రాజు గౌడ్ కాసోజు రామాచారి గజ్జల శంకరాచారి నాగేశ్వరరావు ఎస్ డి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి ఎంపీడీఓ కుసుమ మాధురి



**అక్టోబర్ 23 మన వార్త ప్రతినిధి**

ఆమనగల్ పట్టణం కేంద్రంలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ కుసుమ. మాధురి కోరారు.బుధవారం మేడిగ డ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను స్థానిక ఏం.ఈ.ఓ పాండు తో కలిసి ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు,మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్న బోధన సౌకర్యాలను ఎంపీడిఓ పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేలా వారిని పాఠ్యాంశాల్లోని ప్రశ్న లను అడిగారు.ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్యపుస్తకాలు వివరాలను హెచ్ఎం స్వప్న ని అడిగి తెలుసుకొన్నారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.హరితహారంలో మొక్కలు నాటడం,నీటి ఆవశ్యకత,పరిసరాల పరి శుభ్రత తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించి,చైతన్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంతోషి మరియు కార్యదర్శి వెంకటయ్య. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వినోద్ ను కలిసిన జజ్జురవెల్లి కాంగ్రెస్ నాయకులు



**మంచిర్యాల్ అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి )**

ఈ రోజు బెల్లంపల్లి గడ్డం వినోద్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలవడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రాజలింగు మెరుగు ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు కి విన్నవించడం జరిగింది.కొత్తపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 89 లో ప్రజలు గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ అధికారులు ఈ భూమి రిజర్వేడ్ ఫారెస్ట్ కి చెందినది అని ప్రజలను సాగుచేయకుండా అడ్డుకుంటున్నారని ,గతంలో ఈ సమస్య మ్లా గారికి చెప్పగా జాయింట్ సర్వే జరిపించి కేవలం 6 గురికి మాత్రమే ఇచ్చారని మిగతా వారిని సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని దుర్గం దసరయ్య చెప్పగా త్వరలోనే ఈ సమస్యకి పరిస్కారం చూపుతానని అధికారులతో మాట్లాడి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.అదే విధంగా గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కష్టపడ్డ వారికి ఉన్నత స్థానం ఉంటుందని కన్నెపల్లి మాజీ మాధవరపు సృజనా నర్సింగరావు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెరుగు ప్రసాద్,కొట్రంగి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ మార్కెటింగ్ శాఖ ఆర్జే డియం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తిని తేమ లేకుండా ఆరబెట్టి నాణ్యతతో విక్రయానికి తీసుకురావాలని, మద్దతు ధర పొందాలని కోరారు. 8 నుండి 12 శాతం తేమ ఉండాలని తెలిపారు. నాణ్యమైన పత్తిని సీసీఐ మద్దతు ధర రూ 7, 521నుండి రూ 7,221.16 కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. సీసీఐ కి పత్తిని అమ్ముకునే రైతులు మీ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ తో అనుసంధానం చేసుకున్న మీ యొక్క ఫోన్ కి వో. టి. పి. వచ్చే సెల్ తప్పకుండ తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జె.డి.యం శ్రీనివాస్, డి.డి.యం వి. పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్,ఆర్డీఓ రమేష్ బాబు, సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం,ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది, అర్తి మరియు ఖరీదు వ్యాపారస్తులు, రైతులు, హమాలీ దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన ఉప్తల రవి కుటుంబానికి ఆర్థిక సాయం



**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి):**

అనారోగ్యంతో మరణించిన ఉప్తల రవి దహన సంస్కారాలకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి పీఎంకే ఫౌండేషన్ అందించారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఉప్తల రవి( 35) బుధవారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుడు రవి కుటుంబానికి దహన సంస్కారాలకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గిరవేణ రాజయ్య యాదవ్, కడవెరుగు సంపత్, తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య, గిరవేన గణేష్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి




**శంకరపట్నం,అక్టోబర్ 23 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలో మాదిగల ధర్మ యుద్ధ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగ నిరుద్యోగులను ఉద్యోగ విద్య అవకాశాలలో నష్టపోయే విధంగా మాలలకు కొమ్ము కాస్తూ ఉద్యోగుల భర్తీ చేయడానికి నిరసిస్తూ ఈ నెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలో మాదిగల సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ సదస్సును మాదిగలు ఉపకులాలు,విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకం అంజిబాబు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదేపు నరసయ్య,నాయకులు తుంగ ఆంజనేయులు,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోడూరి మహేష్,మండల అధికార ప్రతినిధి కలికోట సమ్మయ్య, ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు ఆడెపు రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బోర్లకు సిల్ వేసిన మున్సిపల్ అధికారులు..



**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి):**

అక్రమ నిర్మాణాలు నడి రోడ్డు పైనా బొరు వెస్తే ఉ పేక్షించేదిలేదని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నడి రోడ్డు పైనా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బోర్లను బుధవారం మున్సిపల్ అధికారులు తొలగించి సీల్ వేసారు. మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలివాడలో అక్రమంగా నడి రోడ్డు పైనా బోర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిసిన సమాచారంతో దానిని తొలగించి, సీజ్ చేసారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, బోర్లను ఎవరు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్న తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మున్సిపల్ టిపివో శ్రీధర్, ఏఈ నరేష్, టిపిఎస్ ప్రదీప్, మున్సిపల్ సానిటరీ ఇనస్పెక్టర్ సదానందం,సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం,అక్టోబర్ 23 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైన ఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే.. శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బొంతల మల్లయ్య (70) తన వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి చింతలపల్లికి వస్తుండగా ఎరుకలగూడెం-చింతలపల్లి మధ్యలో గుర్తుతెలియని టాటా ఏసి వాహనం ఢీకొనడంతో మల్లయ్యకు కాలు విరిగింది. అక్కడున్న స్థానికులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఏంటి సతీష్ రెడ్డి పైలట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని ఆంబులెన్స్ లోనికి తీసుకొని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## దమ్మాయిగూడ ఐదవ వార్డులో జోరుగా అక్రమ కమర్షియల్ నిర్మాణాలు



**- పట్టించుకోని మున్సిపల్ కమిషనర్...**

**- టౌన్ ప్లానింగ్ లో రాజ్యమేలుతున్న అవినీతి...**

**తెలంగాణ స్టేట్ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్23,(మనవార్త).**

ప్రభుత్వాలు ఎన్ని మారినా కోర్టులు కమిషనర్లకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదనే చెప్పుకోవచ్చు. పూర్తి వివరాలలోకి వెళితే అక్రమ నిర్మాణాలకు దమ్మాయిగూడ మున్సిపాలిటీ అడ్డాగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఉన్నతాధికారులు,ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఫిర్యాదులు అందుతున్న,ఎందుకు మౌనంగా ఉంటున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ సైతం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారనీ విమర్శలు వస్తున్నాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని5 వార్డ్ ప్రజాసాయి గార్డెన్ కి వెళ్లే మెయిన్ రోడ్ లో అక్రమ కమర్షియల్ షట్టర్ల నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ విషయం తెలియట్లేదా? పై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు,దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్,జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికలు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు.

## చిన్నారులనుపనిలోపెట్టుకోవడం చట్టరీత్యనేరము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23 ( మన వార్తా ప్రతినిధి)**

బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని న్యాయమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" క్యాంపెన్ లొ భాగంగ బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెంలో ఉన్న చిన్న బజార్, పెద్ద బజారులలోని కిరణం షాపు, షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలలో ఆకస్మిక తనికి నిర్వహించారు. తనిఖీలలో భాగంగ చిన్న బజారులో ఉన్న రాయల్ కిరాణా షాపులో బాల కార్మికుడిని గుర్తించారు. బాలుడు వివరాలను తెలుసుకొని అతడి తల్లిని పిలిపించి తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఆదేశించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని కిరాణా షాప్ యజమానిని న్యాయమూర్తి హెచ్చరించారు. ఆ బాలుడిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించే బాధ్యతను యజమాని మరియు తల్లి తీసుకొని స్కూల్ లొ అడ్మిషన్ చేయించిన వివరాలను తెలియపరచాలని ఆదేశించారు. ఈ తనికిలో భాగంగ కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## అమెజాన్ ప్రైమ్ లో తుగ్లక్ చిత్రం రిలీజ్



**తెలంగాణ స్టేట్ఇన్చార్జి, భాస్కర్ చారి,అక్టోబర్23,(మనవార్త)**

ఆస్కార్ అవార్డ్ విజేత ప్రముఖ గేయరచయిత అయిన చంద్రబోస్ తుగ్లక్ అనే చిత్రం ద్వారా నటుడిగా వెండితెరకు పరిచయం అయ్యాడు. ఈ చిత్రం అమెజాన్ప్రైమ్లో రిలిస్ అయి మంచి హిట్ టాక్తో దూసుకుపోతున్న సమయంలో చిత్రయూనిట్ మీడియతో ముచ్చటించారు, చంద్రబోస్ నటించిన విధానం రఘు కుంచెతో కలిసి చేసిన ప్రతి సన్నివేశాలు ప్రేక్షకుల్ని అలరించే కథ కథనం విషయంలో దర్శకుడు జయం ప్రణీత్ ప్రతి సన్నివేశాన్ని ఉత్కంఠ పరిచేలా చిత్రీకరించారు. సుమన్ శెట్టి కామెడీ కడుపుబ్బ నవ్విస్తుంది. కొత్త వారైనా అందరూ కూడా తమ పరిధిలో ఆలరించారు జబర్దస్త్ శేషు శాంతి కుమార్ బస్టాప్ కోటేశ్వరరావు శేఖర్ చారి బాలకృష్ణ రాఘవేంద్ర కురుపు దాడి శేఖర్ సంగీతం మహేష్ ధీర, అనిల్ నండూరి సినిమాటోగ్రాఫర్ కిషోర్ కుమార్ విన్నకోట,నిర్మాత వర్మ గీత కాదా స్క్రీన్ ప్లే డైలాగ్స్ దర్శకత్వం జయ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఖరారు..




**-నేడో రేపో నియామకం...**

**-రెండు సంవత్సరాల నిరీక్షణకు తెర...**

**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి):**

వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకానికి రెండు సంవత్సరాల నిరీక్షణకు తెరపడబోతోంది. మార్కెట్ చైర్మన్ పదవుల కోసం నాయకులు చేసిన విశ్వప్రయత్నాల విషయం విధితమే. జమ్మికుంట మార్కెట్ చైర్మన్ ఎస్సి మహిళ,హుజురాబాద్ మార్కెట్ చైర్మన్ ఓసి మహిళ, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ బీసీ మహిళ గా రిజర్వేషన్ అయిన విషయం తెలిసినదే, కాగా మనవార్త పత్రిక కు అందిన విశ్వసనీయం సమాచారం మేరకు జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న సదానందం పేరు ఖరారైంది. అదేవిదంగా హుజురాబాద్ మార్కెట్ చైర్మన్ గా గూడూరి రాజేశ్వరి రెడ్డి, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ గా తౌటం ఝాన్సీ రాణి గౌడ్ లపేర్లు ఖరారైంది. నేడో రేపో వీరు నియామితులు కానున్నారు. రెండు సంవత్సరాలు మార్కెట్ చైర్మన్ పాలకమండలి లేకుండానే గడిచిపోయింది. ఎట్టకేలకు రెండు సంవత్సరాల నిరీక్షణకు తెర పడనుంది.

## వ్యవసాయ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై కేసు నమోదు




**-రిమాండ్ కు తరలింపు..**

**శంకరపట్నం,అక్టోబర్ 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వ్యవసాయ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కేశవపట్నం ఎస్సై కొత్తపెల్లి రవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన సుంకరి చందర్ తండ్రి సారయ్యకు చెందిన తన వ్యవసాయం భూమిలో అవసరాల నిమిత్తం ఒక ఎకరం భూమిని అదే గ్రామానికి చెందిన పెరుమండ్ల రాజబాబుకు అమ్మినారు. ఇదే అదునుగా భావించిన సదరు వ్యక్తి మిగతా రెండు ఎకరాల భూమిని అదనంగా కలుపుకొని మొత్తం మూడు ఎకరాల వ్యవసాయ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తన భూమిని తనకు రిజిస్ట్రేషన్ చేయాలని సారయ్య ఎన్నిసార్లు పంచాయతీ పెట్టినప్పటికీ తన భూమిని తిరిగి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన సుంకరి సారయ్య కేశవపట్నం పొలిమేరలో 2 నెలల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడని తన కుమారుడు సుంకరి చందు గతంలో కేశవపట్నం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా కేసు రిజిస్ట్రేషన్ అయింది. ఇట్టి కేసును పూర్తిస్థాయిలో విచారణ చేసిన పోలీసులు బుధవారం సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన పెరుమండ్ల రాజబాబు మీద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కేశవపట్నం ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి: కలెక్టర్ ప్రావీణ్యా



**కమలాపూర్, అక్టోబర్ 23(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఐకెపి లో పనిచేస్తున్న సిబ్బందిని మరియు అధికారులను రైతులు ఏ రకమైన వరి ధాన్యాలను తెచ్చారని అడిగి తెలుసుకున్నారు ఒక్కొక్క గిడ్డంగి లో ఎంత ధాన్యం నిల్వ చేయచ్చుఅని అడిగి తెలుసుకున్నారు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఒక్కొక్క గిడ్డంగిలో పదివేల క్వింటాళ్ల వరకు వరి ధాన్యాన్ని నిల్వ చేయవచ్చని ఐకెపి సిబ్బంది మరియు అధికారులు తెలిపారు ఆరపోసి ఉన్న ఆర్ఎన్ఆర్ మరియు బాస్మతి ధాన్యాన్ని పరిశీలించారు ఐకెపీ సిబ్బందికి రిజిస్టర్లు సరిగ్గా మెయింటైన్ చేయాలని మరియు కోడింగ్ వేయాలని సూచించారు దీనిని అందరు ఆచరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఏవో లక్ష్మారెడ్డి , డీఎస్ఓ ఉమారాణి డిఆర్డిఓ నాగపద్మజ డిపిఎంజె ప్రకాష్ ,డిటిసిఎస్ రాజేంద్రప్రసాద్, రమేష్, ఏపీఎం నారాయణ ఆర్ ఐ లు సమ్మయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.